


# నవభూమి వరంగల్

అనుబంధం

06 ఏప్రిల్,2025 ఆదివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


### బాబు జగ్జీవన్ రామ్

# జయంతి వేడుకలు

◆ డా.జగ్జీవన్ రామ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల భూమి పూజ



**మంగపేట, ఏప్రిల్ 05(నవభూమి):** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం కొమురం బీమ్ విగ్రహం ఎస్సి కమింటి హాల్ పక్కన బాబు జగజీవన్ రామ్ జయంతినీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ పరికి శ్రీను ఈస%శీ%పెల్లి సురేందర్ మాదిగల ఆధ్వర్యంలో మాన్య సీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతు బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగాడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ భూమి పూజ చేశారు. దళిత గిరిజన సంఘాల నాయకులు ప్రతి సంవత్సరా%శీ% ఎస్సి మాదిగ ఎస్టీ సంఘాలు అందరు ఐక్యతతో ప్రతి విషయం లో కలసి మెలిససి ఉంటు కార్యక్రమాలు జరుపుకోవాలి మన కోసం పోరాడి ప్రాణాలను విడిచిన మహా నీయులకు జయంతులు వర్ధంతులు కలసి జరుపుకోవాలి 1908 ఏప్రిల్ 5న జన్మించిన బాబు జగజీవన్ రామ్ జన్మదినోత్సవన్నీ జరుపుకుంటు షెడ్యూల్ కులాల వంటి అణగారిన ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త రాజకీయ నాయకుడు బాబు జగజీవన్ రామ్ బీహార్లో అంట్టరాని వారిగా పరిగణించబడిన కులంలో జన్మించాడు 1936నుండి పార్లమెంటరియన్ అయ్యాడు 1986వరకు సేవాలాందించారు ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డ్ జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యులు అయన బారతరాజ్యాంగ లో సభ్యులుగా పనిచేశారు అతి చిన్న వయస్సులో కూడా మంత్రికూడా ఆయన 1970నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు తరువాత 1977 నుండి 1979 వరకు మొట్ట మొదటి ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ లో చేరారు అక్కడ అయన నలభై సంవత్సరాలకు పైగా అనేక మంత్రిత్వ శాఖలలో హృదయపూర్వకంగా పనిచేశారు ఈ లాంటి మహనీయుల విగ్రహాల పెట్టుకొనుట కోసం ఈరోజు డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాల భూమి పూజ భూమి నిర్వహించటం జరిగింది. పూజ చేయుటకు వచ్చిన మండల అన్ని రాజకీయ పార్టీ నాయకులు జిల్లా మండల కుల సంఘాల సిద్ధంశెటి వైకుంఠ%శీ%, కుడుముల లక్ష్మనారాయణ సిపిఎం ప్రసాద్ పూనెం రాములు టీవీ హిదయాతుళ్ళ తాటి నాగరాజు చదా మల్లయ్య సైయాద్ హుసేన్ బీజేపీ మండల అధ్యక్షులు జానకిరామ్ ఇట్టి కార్యక్రమం లో పత్రిక మిత్రులు కూడా పాలుగోన్నారు రజాక సంఘం జిల్లా నాయకులు చల్లగురుగుల తిరుపతి నేతకానీ సంఘం జిల్లా ఉపఅధ్యక్షులు పూసల నర్సింహారావు మాల మహానాడు మండల అధ్యక్షులు మంచాల నాగేంద్రబాబు ఎంఎస్పీ జిల్లా నాయకులు వెంపెల్లి మల్లేష్ మాదిగ, కర్రీ శ్రీను, కర్రీ రామ్మోహన్, మురుకుంట్ల నరేందర్దా,గంశ్యాముల పెల్లి సారయ్య, గాజర్ల రాజు, యాసం హరిష్, గుడివాడ శ్రీహరి, నిమ్మగడ్డ ప్రవీణ్, కొండగోర్ల ఉపేందర్, లంజపెల్లి ఆదినారాయణ, ఎల్బీ ముత్యాలు, ఉగ్గుమల్ల మల్ల గణేష్, దాసరి బుజ్జి, బేత నరసింహారావు, నైనారపు కేశవులు, నిడదవోలు శ్రీను, బుల్లికుంట సాంబయ్య, రాజకీయ పార్టీ నాయకులు వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

### రేషన్ డీలర్ల సమస్యలు

# త్వరలో పరిష్కరిస్తాం



### గ్రామాల్లో పూర్తి స్థాయిలో గుడుంబాను

# నిర్మూలించడమే మా లక్ష్యం

◆ గత సంవత్సరం అన్ని శాఖల సమన్వయంతో 614 కేసుల నమోదు

◆ కాటారం ఎక్సైజ్ హౌస్ ఆఫీసర్ కిష్టయ్య బాదావత్



**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ ఫోర్స్ మెంట్ కమలాసన్ రెడ్డి, వరంగల్ డివిజన్ డిప్యూటి కమిషనర్ అంజన్ రావు,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ల ఆదేశాల ప్రకారం కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 5 మండలాలలో నాటు సారాయి పూర్తి స్థాయిలో నిర్మూలన లక్ష్యంతో ఏసి ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ మరియు భూపాలపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ అదే మాదిరిగా ఇతర శాఖ లైన రెవిన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో తేది 02/03/2024 నుండి తేది.31/03/2025 వరకు సంవత్సర కాలంలో అనేక పద్దతిలో కార్యక్రమాలు చేపట్టారు.అందులో భాగంగా నాటు సారాయి తయారు స్తావరాలను గుర్తించి తరచుగా దాడులు చేయడం.ముడి సరుకులు సేకరణ,తయారీ, రవాణా,అమ్మకం అనే ప్రతి దశలో గుర్తించి చర్యలు తీసుకున్నారు.నాటు సారాయి తయారీ స్తావరాలపై తరుచు దాడులు చేసి,నిందితులను వివిధ మండలాల తహసీల్దార్ ల ఎదుట బైండ్ ఓవర్ చేసారు.నాటు సారాయి తయారీకి కావలసిన ముడి సరుకులు ఎక్కడి నుండి వస్తుందో గుర్తించి వాటిని కట్టడి చేయడంతో పాటు అనుమానస్పద రవాణా దారులకు ముందస్తు బైండ్ ఓవర్ చేసారు.నాటు సారాయి రవాణా ఎక్కడైతే జరుగుతుందో అక్కడ ప్రత్యేక నిఘా పెట్టి వాహనాలను, మొబైల్ ఫోన్ లను సీజ్ చేశారు. కేసులలో రెండవ సారి పట్టు పడితే బ్రీచ్ కేసు మూలాన వారిని రిమాండ్ చేయడం,బ్రీచ్ అమౌంట్ రికవరీ చేయడం కూడా జరిగింది.అలాగే తరచుగా నాటు సారాయి తయారు చేసే నిందితులపై హిస్టరీ షీట్ తెరిచారు.నాటుసారాయి అమ్మకాలు జరిగే ప్రాంతాలపై దాడులు చేసి కేసు లు నమోదు చేశారు.నాటు సారాయి అనర్ధాలపై ప్రజలలో అవగాహన కల్పించడం,ప్రతి ఒక్కరు నిర్మూలనకై కృషి చేసే విదంగా వారిలో చైతన్యం కలిగించారు.నారు సారాయి పై రెండు స్పెషల్ డ్రైవ్ కూడా చేపట్టారు.గతంలో జిఈపిఆర్ఎస్ స్కీమ్ కింద లబ్ధి దారులైన వారిని మళ్ళీ నాటు సారాయి తయారు చేయకుండా తరుచుగా సోదాలు నిర్వహించారు.గత సంవత్సరం మార్చి నెల నుండి ఇప్పటి వరకు కాటారం ఎక్సైజ్ స్టేషన్ ఆవరణ లోని ఐదు మండలాల లోని గ్రామాలలో 614 కేసులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కిష్టయ్య తెలిపారు.తరచు నాటు సారాయి తయారు చేసే నిందితులపై 7 పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారు.ఇంకా గ్రామాలలో సారాయి, గుడుంబా,గంజాయి లపై ప్రజల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని,ఎవరైనా గుడుంబా,గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసిన,అమ్మిన చట్ట రీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగు తుందని కాటారం ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కిష్టయ్య బాధావత్ ఒక ప్రకటనలో తెలియ జేశాడు.

### విద్యుత్ షాక్‌తో గుర్రై తీవ్ర గాయాలైన

# కార్మికునికి వైద్యం అందించాలి



## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చెయ్యండి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్

### కాటారం డివిజన్ కార్యదర్శి శ్రావణ్




**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభ లను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ శనివారం విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్ఐ కాటారం డివిజన్ కేంద్రంలో ఏప్రిల్ నెల 25,26,27 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభల వాల్ పోస్టర్ ను శనివారం రోజున మండల కేంద్రంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేస్తుందని అన్నారు.విద్యార్థుల సమస్యలపై రాష్ట్రంలో ఈ మహాసభలు విద్యారంగ సమస్య లపై చర్చించుకొని భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అందుకోసమే ఈ మహాసభ లను నిర్వహించడం జరుగుతుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విడుదల చేసిన వాల్ పోస్టర్ లను ప్రధాన కూడలిలో,పాఠశాలల వద్ద,కళాశాలల వద్ద కమిటీ సభ్యులతో కలిసి ప్రచార నిమిత్తం అంటించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షుడు సాగర్,కాటారం డివిజన్ కమిటీ సభ్యులు తరుణ్,సాగర్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### కాటారంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి, దళిత వర్గాల ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సంధర్భంగా మంథని నియోజక వర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజబాపు మాట్లాడుతూ.. జాతీయ నాయకులైన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని గుర్తు చేసు కోవడానికి,భావి తరాలకి వారి ఆలోచనలను పంచడానికి కృషి చేయాలన్నారు.రాజకీయాలలో స్వాతంత్ర్యం అనంతరం తొలి క్యాబినెట్ నుంచి రాజకీయాలలో ఉన్నంతకాలం మంత్రిగా పని చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అనిపేర్కొన్నారు. రాజకీయాలలోకి రాకముందే అస్పృశ్యత ను నివారించడానికి ఒక ఫోరం ను ఏర్పాటు చేసి తద్వారా సమానత్వం కోసం,దేవాలయాల లోనూ, తాగునీటి బావుల దగ్గర సమానత్వం కోసం పోరాటం జరిపినటువంటి గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు.వారందరి పోరాటాల ఫలితం గానే సమాజం ఈ రక మైనటువంటి మార్పులను పొందగలిగిందని,అలాంటి మహ నీయుల సేవలను గుర్తు చేసు కోవాల్సిన తరుణం ఇది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,అధ్యక్షులు యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాబు,మంథని నియోజక వర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజబాపు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల సమస్యలు

# త్వరలో పరిష్కరిస్తాం

- కాటారంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- మంథని నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తాం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ క్రమక్రమంగా అమలు చేస్తాం



**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**ఆహార భద్రత కార్డు దారు లందరికీ సన్న బియ్యం అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మేనిఫెస్టో లో పేర్కొన్నట్టుగా హామీని నెరవేర్చినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం కాటారం సబ్ డివిజన్ కేంద్రం లోని కాటారం,మలహర్,మహాదేవపూర్,పలిమెల, మహాముత్తారం మండలాలకు సన్న బియ్యం పంపిణీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులతో కలిసి కాటారంలో ప్రారంభించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ గాడి తప్పినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి,నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సంకల్పంతో పేద ప్రజలకు కడుపు నిండాలని పేద ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఎన్నికలలో ప్రజలు ఉత్సాహంతో ఇచ్చిన తీర్పు,ఆశీర్వాదంతో ప్రజలకు మేలు చేయాలనే తపనతో ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తోందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఒక కుటుంబంలో ఒక్కో సభ్యునికి ఆరు కిలోల చొప్పున 4 గురు ఉన్న సభ్యులకు 24 కిలోలు ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం సుమారు 1400/- రూపాయల విలువ కుటుంబానికి ఆదా జరుగుతుందన్నారు.ధనికులే కాకుండా పేద ప్రజలు తమ బియ్యం తినాలని ఆకాంక్ష నెరవేరిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని శ్రీధర్ బాబు వివరించారు.దేశంలోనే సన్న బియ్యం పథకం అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గత ప్రభుత్వ హయాంలో దొడ్డు రకం బియ్యం రీసైక్లింగ్ తో ప్రభుత్వానికి పదివేల కోట్లు నష్టం వాటిల్లడం,రూ. 3 నుండి 4 వేల కోట్లు ప్రభుత్వంపై అదనపు భారం పడుతున్న భరిస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులు నిఘా ఉంచాలని ఎలాంటి అవకతవకలు ఉండ వద్దని మంత్రి అన్నారు.రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్ల పాత్ర ముఖ్యమైనదని, పంపిణీ లో ఎలాంటి తప్పులు జరగ కుండా సక్రమంగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్టు పారిపోవడం లేదని మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి,వ్యవసాయానికి ఉచిత కరెంటు,500/- రూపాయలకే సిలండర్,సన్న బియ్యం పంపిణీ, యువతి యువకులకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.మంథని నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ పథకంలో గృహ నిర్మాణాలు చేస్తామని నిరు పేదలకే గృహాలు మంజూరు చేయాలని ఎలాంటి పైరవీలకు అవకాశం ఇవ్వకుండా అర్హు లైన వారిని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,పౌర సరఫరాల అధికారి శ్రీనాద్,పౌర సరఫరాల డిఎం రాములు,మండల ప్రత్యేక అధికారి,డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ,కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు,ఎంపిడివో లు,రేషన్ దుకాణాల డీలర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్తో గురై

# తీవ్ర గాయాలైన కార్మికునికి వైద్యం అందించాలి

- కారకులైన అధికారులపై చర్యలు తీసుకో గలరు
- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 5** జిల్లాలోని ఘునాథ్ పల్లి మండలం మేకల గట్టు గ్రామంలో ప్రమాదవశాత్తుతో విద్యుత్ ఘాతుకానికి గురై స్తంభంపై నుండి కింద పడిన గ్రామపంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజుకు తీవ్ర గాయాల పాలయ్యాడు .దీనికి కారకులైన పంచాయతీ రాజ్ శాఖ అధికారుల నుండి ప్రభుత్వం బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా శనివారం జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం సిహెచ్ మల్లాచారి అధ్యక్షతన జరిగింది.ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు మేకలగట్టు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒత్తిడి మేరకు గత మూడురోజుల నుండిగ్రామంలోపంచాయతీ కార్మికులు వీధిలైట్లు వేస్తున్నారని వేల్పుల నాగరాజు అనే వ్యక్తి గతంలో కారోబారని తెలిపారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం పేరుతో అన్ని పనులు అందరు చేయాలని కార్మికులను ఒత్తిడి చేయడంతో విద్యుత్ స్తంభానికి వీధిలైట్లు వేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడడం దారుణమని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని తీవ్రంగా మండి పడ్డారు ట్రాక్టర్ నడపరాని వాళ్ళ తోటి ట్రాక్టర్ నడిపించడం కరెంటు గురించి తెలవని వాళ్లతో కరెంట్ పని చేయించడం ఫలితంగా పంచాయతీ కార్మికుల ప్రాణాలు గాలిలో దీపములుగా మారాయన్నారు. వెంటనే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మేకల గట్టు కారోబార్ వేల్పుల నాగరాజు విద్యుత్ ప్రమాదానికి కారణమైన సంబంధిత పంచాయతీ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులను సమీక రించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు బి బాల నరసయ్య పగిడిపల్లి మల్లేష్ ఉమ్మగొని రాజేష్ బి సత్యనారాయణ కొయ్యడ బిక్షపతి ఎన్ రాజు తూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

### 3వ రోజు కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల పాదయాత్రలు



**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం ప్రతాపగిరి,చిదినపల్లి,నస్తూరుపల్లి గ్రామాలలో ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు శనివారం రోజున జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతాపగిరి, చిదినపల్లి,నస్తూరుపల్లి గ్రామాలలో పుర వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ,అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని పేర్కొన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు.జై బాపు,జై భీమ్,జైసంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడిసెల రాజయ్య,జూకంటి రమేష్,ఒడేటి బక్కయ్య,పొట్ట బాపు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ జేయూ జిల్లా ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ వలి నియామకం

**భూపాలపల్లి,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యు.జే.ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ వలి ని నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసాడు.జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్ ల సమక్షంలో వలి కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మొహమ్మద్ వలి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, జగన్,మారపెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ కార్పొరేషన్లో రాజీవ్ యువ వికాసం పధకానికి

# ధరఖాస్తులు చేసుకోగలరు

- జిల్లా షెడ్యూల్డ్ కులముల.సేవా సహకార
- అభివృద్ధి సంఘం అధికారిణి మాధవి లత

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 5** ఎస్సి కార్పొరేషన్లో నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తులు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం అధికారినీ మాధవి లత కోరుతున్నారు.ఈస%శీ%దర్భంగా ఆమె మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం జీవో .ఏంఎస్ నెంబర్-7 ఎస్సి అభివృద్ధి శాఖ 25మార్చ్2025ద్వారా వార్షిక ప్రణాళిక2024-25ను ఆమోదించడం జరిగిందనీ తెలిపారు.వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ టిజిసీసీడీసీ లిమిటెడ్ హైదారాబాద్ వారు ఎస్సి వార్షిక ప్రణాలకను విడుదల చేస్తూ జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశిస్తూ షెడ్యూల్డ్ చేసినారని తెలిపారు.దాని ప్రకారం రాజీవ్ యువ వికాసం పదకానికి నిరుద్యోగ యువతీయువకులుదరఖాస్తులు చేసుకోవడానికీ స%శీ%బ%శీ%దించిన అర్హతలు నిబంధనల వివరాలను మాధవి లత తెలిపారు.,(1)దరఖాస్తు దారుడు ఎస్సి కులానికి చెందిన వారై ఉండాలని,తప్పని సరిగా రేషన్ కార్డు,ఆధార్ కార్డు,కలిగి ఉండవలేనన్నారు.(2)జులై1వతేది వరకూ 21నుంచి 55సంవత్సరాల వయసు కలిగి ఉండవలెనని,వ్యవసాయంతో పాటు వ్యవసాయేతర పథకానికి మాత్రం 21ను%శీ%చి 60సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు.(3)గ్రామీణ ప్రాంతాలు చెందిన వార్షిక అద్దాయం ఒక లక్ష రూపాయల లోపు,పట్టణ మున్సిపాల్టీ, మున్సిపల్ కార్పొరేషన్,నగరపంచటయతికి చెందిన వారి ఆదాయం రెండు లక్షల రూపాయల లోపు కలిగి ఉండాలనీ తెలిపారు.(4)గత అయిదు సంవత్సరాల లోపు దరఖాస్తు దారుడు ఏప్రభుత్వ సంస్థ నుంచి ఇప్పటి వరకు లబ్ధి పొంది ఉండ కూడదని తెలిపారు.(5)మీ సేవతో జారి చేయబడిన కులం,ఆదాయం ఈ ఏడాదికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా కల్గి ఉండ వలేనన్నారు.(6)ఆన్లైన్ ఓబిఏంఏం, ఆఫ్ లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.దరఖాస్తు వెబ్ సైట్ నందు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు.టీఎస్ఓబిఏంఏంఎస్. సీజిజి.గౌట్.ఇన్లో పొందుపరచ బడిందన్నారు.దరఖాస్తు దారుడు డౌన్ లోడ్ చేసుకొని కావాల్సిన డాక్యుమెంట్లను జతపరచి సంబంధిత మండల మున్సిపాల్టీ కార్యాలయాలలో ఇవ్వాలని తెలిపారు.దరఖాస్తులు చేసుకో డానికి ఈనెల14 వరకు చివరి తేది ఆని తెలిపారు.(7)వాహనాముల కొరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ లు,వికలాంగులు సధర%శీ% సర్టిఫికెట్ జతపర్చాలని తెలిపారు జిల్లాలోకి కేటాయించిన టార్గెట్ వివరాలను తెలిపారు. స్వయంఉపాధిపథకానికి 1లక్షకు 90శాతం సబ్సిడీ,బ్యాంక్ లోన్ 10శాతం టార్గెట్ మొత్తం 832 యూనిట్స్ అని తెలిపారు 2లక్షలకుసబ్సిడీ80శాతం,బ్యాంక్ లోన్20శాతం మొత్తం 644 యూనిట్స్ అని తెలిపారు.3లక్షలకు సబ్సిడీ 70శాతం, బ్యాంక్ లోన్ 30 శాతం మొత్తం 409 యూనిట్స్ అని తెలిపారు.4లక్షలకు సబ్సిడీ 70శాతం,బ్యాంకు లోన్ 30శాతం మొత్తం 339యూనిట్లనితెలిపారు.వ్యవసాయం,పశుస%శీ%వర్ధక, హార్టి కల్చర్, సేరి కల్చర్ లకు సంబంధించిన2నుంచి 4లక్షలు వరకు సబ్సిడీ 70శాతం,బ్యాంక్ లోన్ 30 శాతం మొత్తం 199యూనిట్స్ అని తెలిపారు.(8) మైనర్ ఇరిగేషన్,విద్యుదీకరణకు 50,000 రూపాయలకు సబ్సిడీ100శాతం,మొత్తం 498యూనిట్స్ అని తెలిపారు.(9)బోర్ వెల్స్ పంప్ సెట్స్కు1లక్ష 20 వేల రూపా యలు సబ్సిడీ 100శాతం,మొత్తం 47 యూనిట్స్ అని తెలిపారు.(10)ఓ ఆర్ సీ లైన్ లేయింగ్ చార్జెస్ కు 1లక్ష 20వేల రూపాయలు సబ్సిడీ 100శాతం మొత్తం 35యూనిట్స్ అని తెలిపారు.(11)సోలార్ పాసేట్స్ బోర్ వెల్స్ లకు 3 లక్షలు సబ్సిడీ 100శాతం మొత్తం 2యూనిట్స్ అని తెలిపారు.జిల్లాలోని మొత్తం 3005 యూనిట్స్ అని ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత తెలిపారు



### మానవతా దృక్పథంతో మృతుని

# కుటుంబానికి బియ్యం అందజేత

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 05** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య బాధిత కుటుంబాలకు అనేక సేవకార్య క్రమాలు నిర్వహిస్తున్నారు.పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య,సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కార్యక్రమాలలో భాగంగా...మృతుడు గాదెపాక (రిక్షా) రాంమల్లు కుటుంబానికి:మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక (రిక్షా) రాంమల్లు అనారోగ్యంతో గత నెల 23 వ తేదీన మృతి చెందగా, విషయం తెలుసుకున్న పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య శనివారం గాదెపాక రాంమల్లు కుటుంబ సభ్యులను పరమార్శించి 50 కిలోల బియ్యం అందజేసీ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మృతుడి భార్య మాధవి, కుమారులు సన్నీ, సందీప్, సంతోష్, పోషమ్మ,కాంగ్రెస్ పార్టీ



నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్,కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం, కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, ఎడవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ.. దేశంలోనే ఆదర్శనీయ పథకం

**మహాముత్తారం ఏప్రిల్5 నవభూమి:** మహాముత్తారం మండలంలోని జీలపల్లి గ్రామపంచాయతీలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుగొండ వెంకటరెడ్డి రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని వారు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కాటారం అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి,దళిత వర్గాల ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ..జాతీయ నాయకులైన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి,భావి తరాలకి వారి ఆలోచనలను పంచడానికి కృషి చేయాలన్నారు.రాజకీయాలలో స్వాతంత్ర్యం అనంతరం తొలి క్యాబినెట్ నుంచి రాజకీయాలలో ఉన్నంతకాలం మంత్రిగా పని చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అనిపేర్కొన్నారు. రాజకీయాలలోకి రాకముందే అస్పృశ్యతను నివారించడానికి ఒక ఫోరం ను ఏర్పాటు చేసి తద్వారా సమానత్వం కోసం,దేవాలయాల లోనూ, తాగునీటి బావుల దగ్గర సమానత్వం కోసం పోరాటం జరిపినటువంటి గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. వారందరి పోరాటాల ఫలితంగానే సమాజం ఈ రక మైనటువంటి మార్పులను పొంద గలిగిందని, అలాంటి మహ నీయుల సేవలను గుర్తు చేసు కోవాల్సిన తరునం ఇది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ ,పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి,ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, బొమ్మణ భాస్కర్ రెడ్డి,పిలమర్రీ సంపత్,బంధం మల్లారెడ్డి,స్వామి యాదవ్, తిరుపతి రెడ్డి,బొంతల రవీందర్,మేడిపల్లి పూర్ణ చందర్,రాంశెట్టి మనోజ్,బండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ రామనవమి వేడుకలు

**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రోజున శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించు కుని పచ్చని పందిరి తో ప్రారంభమైన వేడుకలు స్వామి వార్లకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి,హోమాలు జరిపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో కొట్టే ప్రభాకర్,పసుల రాంచందర్,కొట్టే రాజేశం,తిప్పిరి సారయ్య,గౌరోజు చిన్న రామన్న,గౌరాజు శ్రీనివాస్,చీమల రాజు, సంతోష్,జీవ సత్యం తదితరులు పాల్గొన్నారు.





### భావి తరాలకు ఉపయోగపడే విధంగా

# నరేంద్ర మోడీ పాలన

- బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశం ముందుకు వెళ్తుంది
- పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి
- కాటారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్
- బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి



**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున మండల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన భారతదేశానికి భారతీయ జనతా పార్టీ అధికారం వచ్చిన తర్వాత దేశాన్ని భారతీయ జనతా పార్టీనీ నరేంద్ర మోడీ ముందుకు తీసుకుపోతున్నాడని అన్నారు. పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ..భారతదేశం అంటే వెనుకబడ్డ దేశం భారత దేశానికి భవిషత్ ఉన్నదా ఇక్కడున్న యువత మొత్తం కూడా దేశాన్ని విడిచిపెట్టి అమెరికాకు, ఆస్ట్రేలియా,యుకె పోదాం అనే తరుణంలో నరేంద్ర మోడీ రావడం ఇవాళ ప్రపంచ దేశాలలో మూడో స్థానానికి ఎదగ డానికి అన్ని రంగాలలో కూడా మనం భారత దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్న సమయంలో ముఖ్యంగా భారతదేశంలో ఎన్నో సంవత్సరాల కెళ్ళి పీడిస్తున్న సమస్యలు మన రామ మందిరం గాని,ఆర్టికల్ 370 గానీ,సీఏఏ గాని,వర్త్ బిల్లు గాని, తిబుల్ తలక్ గాని మన దేశాన్ని పీడిస్తున్న సమస్యలు మన దేశాన్ని సక్రమంగా పద్ధతిగా కులం మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగం ఎలా నిర్ణయిస్తే ఆవిధంగా భారతదేశ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ భారతీయ జనతా పార్టీ దేశం గర్వించే విధంగా ఇప్పటికే కాకుండా భవిషత్ తరాలకు కూడా ఉపయోగ పడే విధంగా నరేంద్ర మోదీ పాలిస్తుందన్నారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంకా అనేక కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లి విధంగా బీజేపీ పరిపాలన కొనసాగు తుందన్నారు.వాటితో పాటు సంక్షేమ పథకాలు పీఎం కిసాన్ పథకం,ఆయుష్మన్ భారత్,పీఎం విష్మకర్ణ యోజన,స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలో కొత్త పెట్టుబడులకు రుణాలు అందించడం వీటితో పాటు కరోనా వచ్చిన సమయంలో తెలంగాణలో ఐదు కిలోల రేషన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు.ఈరోజుల్లో ప్రజలు సన్న బియ్యం తినడానికి అలవాటు పడిన సమయంలో కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్బంగా చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం రోజు కాటారం మండల కేంద్రంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హంగులు ఆర్బాటాలతో సన్న బియ్యం పంపిణీ ఏర్పాట్లు చేసుకోవడం నిజంగా సిగ్గు చేటు అని,శ్రీధర్ బాబు పేరు కోసం అమాయకమైన ప్రజలను నియోజక వర్గంలోని 5 మండలాల రేషన్ డీలర్లను ఒక్కొక్కరూ ఐదుగురి చొప్పున మందిని తీసుకు రావలని హుకుం ప్రదర్శించడం సమంజసం కాదు అని అన్నారు.కేవలం నీ పలుకుబడి కోసం ప్రజల ను ఎండలో తీసుకు వచ్చి కేవలం 20 మందికి మాత్రమే బియ్యం ఇచ్చి,మిగతా లబ్ధిదారులను వట్టి గానే పంపించారని,సన్న బియ్యం ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ముగ్గురు సభ్యులు ఉంటే, ముగ్గురు సభ్యులకు గాను కేంద్ర ప్రభుత్వం రూ. 562.80/- చొప్పున ఒక కేజీ బియ్యానికి రూ. 37.50/- ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కుటుంబంలో ముగ్గురు సభ్యులు ఉంటే వారికి కేవలం రూ.126.3/- ఇస్తుందని తెలిపారు. సొమ్ము ఒకరిది సోకు ఒక్కరిది అన్నట్టుగా దుద్ధిళ్ల శ్రీధర్ బాబు వ్యవహరిస్తూన్నాడు అని పేర్కొన్నాడు. దేశం ఏ ఒక్క సాధారణ మధ్యతరగతి కుటుంబ సభ్యులు కడుపునిండా సన్నం బియ్యం అందించాలనే ఆలోచనతో మోదీ ఇస్తుంటే ఇక్కడ నాయకులు మాత్రం మేమే ఇస్తున్నాం అనీ మాట్లాడుతున్నారన్నారు.మోదీ కరోనా కష్టకాలం లో భారతదేశ వ్యాప్తంగా 180 కోట్ల మంది ప్రజల కు ఒక్కరికి 5 కేజీల చొప్పున ప్రతీ రాష్ట్రానికి పంపిస్తున్నారని గుర్తు చేశారు.దేశంలో ప్రప్రథమంగా ఇస్తున్నాం అనీ చెప్పుకునే శ్రీధర్ బాబు ఇప్పటికే దేశంలో ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణి చేస్తుంది బీజేపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.శ్రీధర్ బాబు ఐదు పర్యాయాలుగా ప్రాతి నిత్యం వహిస్తున్నారని,ఈ అబద్దాలు చెప్పి,డబ్బులు పంచి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి మాత్రమే శ్రీధర్ బాబు అతని ఐదు సార్లు ఎన్నికల్లో గెలిసాడు అని పేర్కొన్నాడు.ప్రతీ ఎన్నికలో మోస పూరితమైన హామీలు ఇచ్చి గెలిసాడు తప్పా మరేమి లేదని,దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారాన్ని అడ్డు పెట్టుకొని పోలీస్ వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా వాడుకుంటున్నారన్నాడు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా మీకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్,మేడిపల్లి పూర్ణచందర్,రాంశెట్టి మనోజ్, బండ శ్రీకాంత్,సీనియర్ నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి,ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, పిలమరి సంపత్,బండం మల్లారెడ్డి, స్వామి యాదవ్,తిరుపతి రెడ్డి,బొంతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

### కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

**కాటారం,ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రం లోనీ ఆదర్శనగర్ కాలనీ లో మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం సామజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారని,దేశానికీ అయన చేసిన సేవలు నిరుపమానం అని అయన చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారని,దళితుల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని, యువత జగ్జీవన్ రామ్ నీ ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని,ఆయన ఆశయం కోసం పని చేయాలనీ మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్, ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్,హట్కర్ రమేష్ నాయక్,గడ్డం కొమురయ్య యాదవ్,పంతకాని మల్లికార్జున్, అంబేద్కర్ సంగం అధ్యక్షులు మంత్రి మధు,పందిర్ల రాజన్న,దుర్గ రావు,చిర్ల ఎల్లా రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణా లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 05** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ,కళ్యాణా లక్ష్మీ,షాధి ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే .. ప్రజా బాధల్లో భాగస్వామ్యం కావడమే మంచి పాలనకు నిదర్శనమని,ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితుల్లో పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో ప్రభుత్వం నుంచి అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తోందని,కళ్యాణా లక్ష్మీ,షాధి ముబారక్ పథకాలు ఆడపిల్ల పెళ్లి చేసిన నిరుపేద,మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఆసర నిస్తాయని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..తన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వానికి హక్కుగా సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ పథకాల వల్ల అనేకమంది నిరుపేద కుటుంబాలకు న్యాయం జరగాలని,అలాగే, ప్రభుత్వ పథకాలను అర్హులు పొందడానికి ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని, అందుకు అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంఆర్ఓ పొట్టబత్తుల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరాగని కుమారస్వామి,పాలకుర్తి మాజీ సర్పంచులు బక్క పుల్లయ్య,వీరమనేని యాకాంతరావు,పోగు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్ ,బిర్రు సోమేశ్వర్, వీఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ మోలుగురి యాకయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్,సీనియర్ నాయకులు ఐలేష్ యాదవ్,అంజిరావు,పసులాది ఐలయ్య,ఎడవెల్లి పురుషోత్తం,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

# ఆశయాలను కొనసాగించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్





**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 5** మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోయే విధంగా కొనసాగించాలని జిల్లాఅదనపుకలెక్టం ్(స్థానికసంస్థలు)పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అద్యక్షులు పార్నంది వెంకట స్వామి సభాద్యక్షతన డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ జయంతి సందర్భంగా అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసిమహనీయులవిగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి సీట్లను పంపిణి చేశారు. ఏర్పాటు చేసిన సభలో డి.సి.పి. రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి.నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసీ,అదనపు కలెక్టర్ సభను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి మాట్లాడారు.వ్యక్తిగా రూపుదిద్దుకున్న బాబూ జగజ్జివన్ రామ్ మహోన్నత వ్యవస్థను రూపకల్పన చేయడంతోనే అట్టడుగున ఉన్న బడుగు బలహీనవర్గాలు రిజర్వేషన్లతోనేఎదుగుతూ ఉన్నారని తెలిపారు. వారి ఆశయాలను పుణికి పుచ్చుకొని ముందడుగు వేయడం జరుగుతున్నదని, మరింత ప్రోత్సాహంతో ఇవ్వవలసిన అవసరముందని అన్నారు.దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో, ఉన్నత ఆశయాలతో, ఉన్నత విద్యాభ్యాసం తో బీహార్ నుండి శాసనసభలో అడుగిడి వ్యవసాయ, రైల్వే, రక్షణ, కార్మిక మంత్రిగా అనేకశాఖలను సమర్ధవంతంగానిర్వహించా రన్నారు.ఉత్తమ పార్లమెంటేరియన్గా పేరొంది భారత ఉప ప్రధానిగా ఉన్నత పదవులను అధిష్టించి అంటరానితనం సమూలంగా తొలగించేందుకు ,ప్రజల్లో చైతన్యం తీసుకు రావల్సిన అవసరముందన్నారు.విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలని, జీవితచరిత్రను పాఠ్య అంశ%శీ%గా చేర్చాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్పవ్యక్తని అన్నారు. సమతా దివాన్గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జివన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు.జిల్లాలో షెడ్యూల్ కులాలపాఠశాలలు, గురు కులాలలో నాణ్యమైన విద్యనుఅందిస్తున్నా మన్నారు.నిరుపేద విద్యార్థులు ఈయొక్క అవకాశాలను వినియోగించు కోవాలన్నారు.అనంతరం మున్సిపల్





కార్పోరేషన్లో పని చేస్తున్న పారిశుధ్యకార్మికులనుశాలువాలతో సన్మానించారు. తదుపరి సహపంక్తి భోజన కార్యక్రమంలో అదనపుకలెక్టర్ పాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మెడ శ్రీనివాస్, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులములఅభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్,ఎస్సికార్పొరేషన్ ఈడీ మాధవి లత,బిసి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,కల్నల్ భిక్షపతి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, దూసరి ధనలక్ష్మి,బానోతుధర్మభిక్షం,ప్రధాన కార్యదర్శి కన్నారపు శివశంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్,గద్ద సాయికుమార్,ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బొట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు గాదెపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు,నాయకులు,పోలీస్అధికారులుటి.ఎస్.ఎస్.కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో ఘనంగా సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రాయపర్తి ఏప్రిల్ 5(నవభూమి) :** రాయపర్తి మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ యొక్క జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్





పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కలిసి ఆ మహనీయుడికిఈ ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి కొయ్యాడ చంద్రమోహన్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వినర్ రాజయ్య ,మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, కళ్యాణ్ గౌడ్ ,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బందెల బాలరాజ్, ఐత సాంబయ్య, గారే బిక్షపతి ,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, సిలువేరు సాయి గౌడ్,ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, కోలా సంపత్,ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, జలగం రవి, ఉబ్బని కిషోర్, గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## కొడకండ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి





**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 05** జిల్లాలోని పాలకుర్తి నియోజవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో,మండల అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం తెలియజేశారు.అనంతరం..స్థానిక తహసీల్దార్ కార్యలయంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా తాసిల్దార్ ఛాంబర్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..మండల కేంద్రంలో పద్మశాలి సోదరుల అభ్యున్నతి కొరకు టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కొరకు అసెంబ్లీలో చర్చించి మంజూరుకు కృషి చేశానని, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో టెక్స్టైల్ పార్కు గురించి అసెంబ్లీలో నిధులు మంజూరు చేసి పార్క్ ను ఏర్పాటు చేసి, ఉద్యోగ కల్పన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గత ప్రభుత్వం రాజకీయ ఆర్భాటాలతో ఎలక్షన్ కోడ్ కు పావుగంట ముందు కొబ్బరికాయ కొట్టారని,అయిన ప్రజలు నమ్మలేదంటూ ఎమ్మెల్యే చురకలాంటించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ తనను కలిసిన ప్రతి సారి టెక్స్టైల్ పార్కు గురించి అడుగుతున్నారని,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.అనంతరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, అధికారులు,ఏఎంసీ డైరెక్టర్ లు,కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మహాముత్తారం ఏప్రిల్ 5 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 188వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తన్నారు. భారత జాతీయ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో పాల్గొని దేశానికి స్వాతంత్రం రావడానికి కారకుడయ్యారన్నారు. స్వాతంత్ర అనంతరం కూడా దేశ అభ్యున్నతి కోసం పాటుపడ్డాడన్నారు. భారత దేశ మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా పని చేస్తూ కార్మికుల అభివృద్ధి కోసం, కర్షకుల కోసం రైతుల కోసం వారి అభివృద్ధి కోసం పనిచేసిన మహానీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రంగాల ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ పథకాలు

# సామాజిక న్యాయానికి ప్రతీక ఎమ్మెల్యే





### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి

పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 05 జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రముఖ సంక్షేమ పథకాలలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 42 మంది లబ్ధిదారులకు రూ. 42,00,672 విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మరో 19 మంది లబ్ధిదారులకు రూ. 7,34,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారాబంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు.పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈసందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

### బాధిత కుటుంబాలకు అండగా

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి ఏప్రిల్ 5 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో.బండారి అశోక్ కు ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి, మరియు కొత్త రాయపర్తి లో గారే వెంకన్నగారి భార్య కు అనారోగ్యం తో ఉండగా పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి, మరియు ఎనగందుల యాదమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన. మరియు రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో.బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలకుంట సోమయ్య గనాల్లం రాజు ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేసిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డమరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,పార్టీ ముఖ్య నాయకులు ఆనంతుల కృష్ణ రెడ్డి, ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, ఐత రవి, ఉబ్బని కిషోర్, గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.





